**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**
**Telangana State Committee**
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com

తేది: 05.04.2021

# కేంద్రం నల్లచట్టాలను వెనక్కు తీసుకోవాలి
# వ్యవసాయ రంగాన్ని కాపాడాలి

వ్యవసాయ నల్ల చట్టాల రద్దు, డిస్కామ్‌ల ప్రయివేటీకరణ చట్టం నిలుపుదల, ఎంఎస్‌పీని చట్టం చేయాలనే డిమాండ్లతో ఢిల్లీ సరిహద్దు ప్రాంతంలో గత 128 రోజులుగా లక్షలాది మంది రైతులు ఆందోళనలు చేస్తున్నారు. ఇప్పటికే రెండు సార్లు దేశ వ్యాపిత బంద్‌లు జరిగాయి. గాంధేయ పద్దతిలో రైతులు చేస్తున్న ఆందోళనలు మోడీ ప్రభుత్వ చెవికి ఎక్కడంలేదు. కేంద్రం నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తూ, కార్పొరేట్లకు ఉపయోగపడే నిర్ణయాలు చేస్తున్నది. ఈ నేపథ్యంలో రైతాంగ సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు పోరాటం తప్ప మరో మార్గం లేదని పోరాటం చేస్తున్న రైతాంగానికి సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నది. ఈ ఉద్యమంలో ఎండకు, వానకు, చలికి తమ ప్రాణాలు త్యాగం చేసిన 300 మంది రైతన్నలకు సంతాపాన్ని ప్రకటిస్తున్నది.

దేశంలో నిత్యావసర వస్తువుల ధరలతో పాటు, వంట నూనెల ధరలు విపరీతంగా పెరిగాయి. ప్రభుత్వ పన్నులతో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలకు అడ్డూ అదుపులేదు. బ్యాంకింగ్ వ్యవస్థ ప్రమాదంలో ఉంది. నిరుద్యోగం తీవ్రస్థాయిలో పెరిగింది. దీనికి తోడు మోడీ ఈ యేడాది 100 ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరిస్తామని అదే ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి తోడ్పడుతుందని బీరాలు పలుకుతున్నాడు. కోవిడ్ కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ గత ఏడాది మార్చి నుండి మరింత క్షీణించింది. 2021 మార్చి నాటికి జీడీపీ మైనస్ 7శాతానికి పడిపోగా, ఈ కాలంలో ఒక్క వ్యవసాయ రంగంలో మాత్రమే ప్లస్ 3.5 శాతం అభివృద్ధి సాధించింది. కోవిడ్ రెండవ దశ ప్రారంభమైంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థను మరింత కుంగుబాటుకు దారితీసే ప్రమాదం ఉన్నది.

ఈ పరిస్థితుల్లో రైతుల న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

(తమ్మినేని వీరభద్రం)
కార్యదర్శి